

పెద్దపల్లి : ప్రచారం చేస్తున్న నాయకులు



ఓదెల : బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రం అందజేస్తున్న జడ్పీటీసీ గంట రాములు



కాల్వశ్రీరాంపూర్ : దర్గాలో ప్రార్థన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలే..

- పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి
- నమూనా బ్యాలెట్‌తో ప్రచారం



పెద్దపల్లి : నమూనా బ్యాలెట్ చూపిస్తూ ఓటు వేయాలని కోరుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి

పెద్దపల్లి, నవంబర్ 20: పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలు తప్పవని పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 19,20,22, 24వ వార్డుల్లో నమూనా బ్యాలెట్‌తో సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ లేని గల్లీ లేదన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి, దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపిస్తే పెద్దపల్లి మాడల్ సిటీగా మారుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఏఎంసీ చైర్మన్ జడల సురేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఫహీం, వార్డు అధ్యక్షుడు నాగుల ఓదెలు, పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు వరాల సంపత్, నాయకులు ఉప్పు రాంచంద్రం, కొంతం సురేశ్, కొంతం రాజమౌళి, కొంతం శ్రీను, ఎండీ తాజ్, నాంసాని నరేశ్, కమటం శ్రీధర్, బొంకూరు నరేందర్, బొంకూరి కైలాసం, మధు, శ్యామ్, సాగర్, పద్మ, అశ్విని, సంధ్య పాల్గొన్నారు. 26వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు కమాన్ రోడ్‌లోని ప్రతి షాపునకు వెళ్లి మ్యానిఫెస్టో కరపత్రం అందిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారం లో కుక్క విక్రమ్, పేర్క ప్రేమ్, పేర్క శివ విజ్ఞాన్, కుక్క ప్రణయ్, కుక్క అభినయ్, కుక్క ఆంజనేయులు, కుక్క సుమంత్, కుక్క శివజ్యోతి సిద్ధూ పాల్గొన్నారు.

**దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలి**

పెద్దపల్లి టౌన్, నవంబర్ 20: పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పట్టణాన్ని సుందరీకరించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని మూడోసారి కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని 11వ వార్డు కౌన్సిలర్ పూదరి చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. వార్డులోని రంగంపల్లి, రెడ్డి కాలనీ, నల్ల పోచమ్మవాడ, బండివాడల్లో ఎన్నికల మ్యానిఫెస్టో కర పత్రాలు అందజేస్తు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు పెర్క కనుకయ్య, పూదరి మల్లయ్య, యాకుబ్, వైద శ్రీనివాస్, అనిల్, చందు, శేఖర్, పాల్గొన్నారు.

**ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి**

సుల్తానాబాద్ రూరల్, నవంబర్ 20: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పార్టీ మండల కన్వీనర్ దీకొండ భూమేశ్‌కుమార్ సూచించారు. భూపతిపూర్‌లో పర్యటించి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. పెద్దపల్లిలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజయ్య, మాజీ సర్పంచ్ పోచంపల్లి పోచమల్లు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు స్వామి, బీఆర్ఎస్ శ్రేణులు కనుకయ్య, సంపత్, నరేశ్, తిరుపతి, లింగమూర్తి, వీరమల్లు, ఆంజనేయులు, మహేందర్, మనోహర్, రాజు ఉన్నారు. గర్రెపల్లిలో సర్పంచుల ఫోరం మాజీ మండ లాధ్యక్షుడు పడాల అజయ్‌గౌడ్, విండో మాజీ చైర్మన్ వీరగోని రమేశ్‌గౌడ్ హాజరై బీఆర్ ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, రజినీ, మురళి, సంపత్, నరేశ్, సతీశ్, పోచయ్య, శ్రీనివాస్, ముస్తఫా, వెంకట్, అంజి, మల్లయ్య, బుచ్చిబాబు, కుమార్ ఉన్నారు.

**పిట్టల ఎల్లయ్యపల్లెలో ప్రచారం**

ఓదెల, నవంబర్ 20: పిట్టల ఎల్లయ్యపల్లెలో జడ్పీటీసీ గంట రాములు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్‌తోనే ప్రజలు ఆశించిన అభివృద్ధి జరుగుతుందని, పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ఉప సర్పంచ్ వేల్పుల సరోజన– ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు వేల్పుల చంద్రశేఖర్, అరుణ్‌కుమార్, పిట్టల స్వామి, శ్రీకాంత్, రామారావు, శ్రీనివాస్, కుమార్, వెంకటయ్య,వీరేశం,ఓదెలు, రాజ య్య, తిరుపతి, రాజు, కొమురయ్య పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ విజయం సాధించాలని పూజలు**

కాల్వశ్రీరాంపూర్, నవంబర్20: రాష్ట్రంలో బీఆర్ఎస్ విజయం సాధించి, సీఎంగా కేసీఆర్ మళ్లీ అధికారం చేపట్టాలని కోరుతూ వెన్నంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తమ్మిశెట్టి నాగభూషణం జమ్మికుంటలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రార్థనలు చేశారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దాసరి మనోహర్‌రెడ్డి మూడోసారి విజయం సాధించాలని ప్రార్థించారు.

**సుల్తానాబాద్‌లో..**


సుల్తానాబాద్, నవంబర్ 20: సుల్తానాబాద్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ఐల రమేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో పసెడ్ల మమత, పారుపల్లి జ్ఞానేశ్వరి, కూకట్ల గోపి, గొట్టం లక్ష్మి, అనుమల అరుణ బాపురావు, రేవెల్లి తిరుపతి, గుర్రాల శ్రీనివాస్, నాయకులు గొట్టం మహేశ్, తిప్పారపు దయాకర్, సాజిద్, మియాపురం శ్రీనివాస్, వహీద్, కనక భూషణం వేయికండ్ల నరేందర్, అమ్ముల భూమయ్య, గెల్లు ముత్యాలు, గెల్లు మనోహర్, బండి సంపత్ బైరగోని ప్రభాకర్, కోట సురేందర్ ఉన్నారు.



సుల్తానాబాద్ రూరల్ : గర్రెపల్లిలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు



సుల్తానాబాద్ : మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పెద్దపల్లి టౌన్ : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌తోనే యాదవుల సంక్షేమం




మాట్లాడుతున్న ఓదెల ఆలయ కమిటీ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్

పెద్దపల్లి టౌన్, నవంబర్ 20: బీఆర్ఎస్ పార్టీతోనే యాదవ్‌లకు సంక్షేమ ఫలాలు దక్కాయని ఓదెల దేవస్థానం చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. గత పాలకులు యాదవులను ఓటు బ్యాంకుగానే చూశారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వచ్చాక సీఎం కేసీఆర్ యాదవులను ఆర్థికాభ్యున్నతి దిశగా ప్రోత్సహిస్తున్నారని తెలి పారు. ఇప్పటి వరకు యాదవులకు 75శాతం మందికి గొర్రెలు పంపిణీ పూర్తయిందన్నారు. ఎన్నికల అనంతరం మిగిలిన 25శాతం మందికి పంపిణీ ఉంటుందని తెలిపారు. యాదవు సామాజిక వర్గంలో ఐదుగురికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చినట్లు చెప్పారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యాదవు ఆత్మగౌరవ భవనం కోసం స్థలం కేటాయించారని వివరించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు యాదవులు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. యాదవ సంఘం నాయకులు ఆవుల కిషన్, అర్కుటి రామస్వామి, పాలేటి కొమురయ్య, సలేంద్ర రాములు, నర్ల పోల్‌రాజ య్య, బత్తుల అంజయ్య, పెగడ శ్రీనివాస్, లింగ య్య, కొమురయ్య, సాగర్ యాదవ్ పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

సుల్తానాబాద్, నవంబర్ 20 : ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో శశికళం, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ కోరారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడ్డారు. ఓటు విలువైనదని,వృథా చేసుకోవద్దన్నారు. ఎన్నికల్లో సరైన అభ్యర్థిని ఎన్నుకొని అభివృద్ధికి సహకరించాలన్నారు. శ్రీవాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు, వివిధ శాఖల సిబ్బంది ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు, బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పత్తి కొనుగోళ్లు

పెద్దపల్లి, నవంబర్20: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పత్తి కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. సోమవారం 286 మంది రైతుల నుంచి 905 క్వింటాళ్ల పత్తిని వ్యాపారులు కొనుగోలు చేశారు. క్వింటాల్ పత్తికి కనిష్ఠ ధర రూ. 5911, గరిష్ఠ ధర రూ. 6816, మోడల్ ధర రూ. 6711 లభించిందని మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్ వెల్లడించారు.